# జమిలి ఎన్నికలు - సాధ్యాసాధ్యాలు

**ఒకే దేశం.. ఒకే ఎన్నిక ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ మార్చి 14న అందజేసిన నివేదికలోని సిఫారసులకు కేంద్ర మంత్రి మండలి 2024, సెప్టెంబర్ 18న ఆమోదం తెలిపింది. ఉన్నత స్థాయి కమిటీ 18 రాజ్యాంగ సవరణలను సిఫారసు చేసింది.**




- ‘ఒకే దేశం, ఒకే ఎన్నిక’ విధానాన్ని అమలు చేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియ సులభతరం అవుతుంది. లోక్‌సభకు, రాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికలు వేర్వేరుగా నిర్వహించడం వల్ల ఖర్చు ఎక్కువవుతుంది. కాబట్టి ఏక కాలంలో నిర్వహిస్తే ఖర్చులు తగ్గుతాయి. ఎన్నికల కోసం 2009లో రూ.1115 కోట్లు, 2014లో రూ.3,870 కోట్లు, 2019లో రూ.10 వేల కోట్లు ఖర్చయ్యింది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహిస్తే వేగవంతమైన ఆర్థిక వృద్ధికి దారితీస్తుందని ప్యానెల్ పేర్కొంది. లోక్‌సభ, రాష్ట్ర శాసన సభ, పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తే కార్మికులు పలుమార్లు ఓటేయడం కోసం సెలవులపై తమ ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని, దీనివల్ల ఉత్పత్తిలో అంతరాయం కలుగుతుందని వెల్లడించింది. దాన్ని నివారించాలంటే జమిలి ఎన్నికలే పరిష్కారమని పేర్కొన్నది.
- జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే పార్లమెంట్ ఎన్నికలతో పాటు అన్ని రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో వివిధ రాష్ట్రాల అసెంబ్లీల గడువులు వివిధ రకాలుగా ఉన్నాయి. కొన్ని రాష్ట్రాల అసెంబ్లీల గడువు పెంచడమో లేదా కుదించడమో చేయాలి. కానీ అది అనుకున్నంత సులభం కాదు. దీనికి రాజ్యాంగపరమైన అవరోధాలు ఎన్నో ఉన్నాయి. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టానికి సవరణలు చేయడంతో పాటు పలు కీలక రాజ్యాంగ సవరణలకు పార్లమెంట్ ఆమోదముద్ర వేయాలి.
- జమిలి ఎన్నికలు కార్యరూపం దాల్చాలంటే అనేక అవాంతరాలు ఉన్నాయి. దేశంలో ఉన్న 62 రాజకీయ పార్టీలకు 47 పార్టీలు స్పందించాయి. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తులు, మాజీ ఎన్నికల ప్రధాన కమిషనర్లు, హైకోర్టు జడ్జిలతో సహా 32 పార్టీలు ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తుండగా, 15 పార్టీలు మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. 15 పార్టీలు స్పందించలేదు. దీన్ని ఆచరణలోకి తీసుకురావాలంటే పార్లమెంట్‌లో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. ఉభయ సభల్లో బీజేపీకి ప్రస్తుతం సాధారణ మెజారిటీ మాత్రమే ఉంది. రాజ్యసభలో 52, లోక్‌సభలో 72 ఓట్లు తక్కువ పడుతున్నాయి. అంతేకాదు పార్లమెంట్‌లో 6 రాజ్యాంగ సవరణలు చేయాలని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు. అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాలు ఆమోదించాలి. ఇంతటి సుదీర్ఘ ప్రక్రియలో దేశ వ్యాప్తంగా సర్వామోదం పొందడం అసాధ్యం అని వ్యాఖ్యలు చేస్తున్నారు. రాజ్యాంగ సవరణలను పార్లమెంట్ 2/3 మెజారిటీతో ఆమోదించాలి.

**లోక్‌సభలో**

**ప్రస్తుత ఎన్‌డీఏ బలం 293**

**ఆమోదానికి అవసరమైనది 362**

రాజ్యసభలో

**ప్రస్తుత ఎన్‌డీఏ బలం 121**

**ఆమోదానికి అవసరమైనది 164**

- దేశంలో సగం అంటే దాదాపు 14 రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదం తెలపాలి. ప్రస్తుతం బీజేపీ సారథ్యంలోని ఎన్‌డీఏ 20 రాష్ట్రాల్లో (బీజేపీ సొంతంగా 13 రాష్ట్రాల్లో) అధికారంలో ఉంది. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తుంది. జాతీయ పార్టీల్లో బీజేపీ, నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) సమర్థిస్తే కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్‌పీ), సీపీఎం వ్యతిరేకించాయి.

**మద్దతిచ్చిన రాష్ట్ర పార్టీలు**

- ఏఐఏడీఎంకే, ఆల్ జార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్, అప్నాదళ్ (సోనేలాల్), అసోం గణపరిషత్, బిజూ జనతాదళ్, లోక్ జనశక్తి పార్టీ, మిజో నేషనల్ పార్టీ, ఎన్‌డీపీపీ, శివసేన, జేడీయూ, సిక్కిం క్రాంతికారీ పార్టీ, శిరోమణి అకాలీదళ్, యూపీపీఎల్.

**వ్యతిరేకించిన పార్టీలు**

- ఏఐయూడీఎఫ్, తృణమూల్ కాంగ్రెస్, ఏఐఎంఐఎం, సీపీఐ, డీఎంకే, నాగా పీపుల్స్ ఫ్రంట్, సమాజ్‌వాదీ పార్టీతో పాటు మరికొన్ని పార్టీలు వ్యతిరేకించాయి.

**స్పందన తెలపని పార్టీలు**

- టీడీపీ, వైఎస్సార్‌సీపీ, బీఆర్‌ఎస్, ఐయూఎంఎల్, ఎన్‌సీ, జేడీఎస్, జేఎంఎం, కేరళ కాంగ్రెస్, ఎన్సీపీ, ఆర్జేడీ, రాష్ట్రీయ్ లోక్ తాంత్రిక్ పార్టీ (ఆర్‌ఎస్‌పీ), ఎస్‌డీఎఫ్.

**ఏ దేశాల్లో అధ్యయనం**

- జమిలి ఎన్నికలపై నివేదిక సమర్పించిన కోవింద్ కమిటీ 7 దేశాల్లో అధ్యయనం చేసింది. అవి.. దక్షిణాఫ్రికా, స్వీడన్, బెల్జియం, జర్మనీ, జపాన్, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్.

**జమిలి సాధ్యానికి కర్తవ్యాలు**

- 1951 ప్రజాప్రాతినిధ్య సవరణ చట్టం చేయాలి
- జమిలి ఎన్నికల కోసం 18 రాజ్యాంగ సవరణలను లెవల్ కమిటీ సిఫారసు చేసింది. వీటిలో ముఖ్యమైనవి.. ఆరు రాజ్యాంగ సవరణలకు పార్లమెంట్ ఆమోదముద్ర వేయాలి.

1. ఆర్టికల్ 83 (లోక్‌సభ, రాజ్యసభల ఎన్నిక కాలపరిమితి)
2. ఆర్టికల్ 172 (1) (రాష్ట్రాల అసెంబ్లీలకు ఐదేళ్ల గడువు నిర్దేశించింది)
3. ఆర్టికల్ 83 (2) అత్యయిక పరిస్థితుల సమయంలో సభా కాలపరిమితిని ఏడాది మించకుండా పార్లమెంట్ చట్టం ద్వారా వీలు కల్పించేది. ఆర్టికల్ 172 (1) రాష్ట్రాల అసెంబ్లీలకు ఇలాంటి వీలుంది.
4. ఆర్టికల్ 85 (2) (బి) రాష్ట్రపతికి లోక్‌సభను రద్దు చేసే అధికారం ఉంది. అదేవిధంగా ఆర్టికల్ 174 (2), (బి) కింద రాష్ట్ర అసెంబ్లీ రద్దు అధికారం గవర్నర్‌కు దఖలు పరిచింది.
5. ఆర్టికల్ 356 (రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలనకు వీలు కల్పించేది)
6. ఆర్టికల్ 324 ఎన్నికల కమిషన్ అధికారాలకు సంబంధించింది

**ఏక కాలంలో ఎన్నికలు జరిగిన సందర్భాలు**

- స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రెండు దశాబ్దాల పాటు లోక్‌సభకు, రాష్ట్ర శాసన సభలకు ఒకే సారి ఎన్నికలు జరిగాయి.
- 1951-52, 1957, 1962, 1967లో ఒకే సారి ఎన్నికలు నిర్వహించారు.

ఈ సమయంలో బీహార్, బొంబాయి, మద్రాస్, మైసూర్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ శాసన సభలను వాటి పదవీ కాలం పూర్తి కాకముందు రద్దు చేశారు. 1968-69లో కొన్ని రాష్ట్రాల శాసన సభలు రద్దు కావడం, 1970లో లోక్‌సభను రద్దు చేయడం ఆ తర్వాత 1971లో సార్వత్రిక ఎన్నికలు జరగడం వంటి పరిణామాలతో జమిలి ఎన్నికలు జరగలేదు.

- దేశ వ్యాప్తంగా 1951 నుంచి 1967 వరకు నాలుగు సార్లు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించారు.

## కోవింద్ కమిటీ సూచనలు

- జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగానికి 18 సవరణలు చేయాలి.
- ఒక ప్రత్యేక న్యాయ, రక్షణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.
- మొదటి దశలో లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలి.
- రెండో దశలో 100 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు చేపట్టాలి.
- లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థలకు ఒకటే ఉమ్మడి ఎన్నికల ఓటర్ల జాబితా ఉండాలి.
- జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే రాజ్యాంగంలో కనీసం ఐదు ప్రకరణలు సవరణ చేయాలి.
- ఏకకాల ఎన్నికల కోసం లోక్‌సభ తొలిసారి సమావేశమైన తేదీని అపాయింటెడ్ డే గా గుర్తించాలి.
- అపాయింటెడ్ డే ఆధారంగా అసెంబ్లీ పదవీ కాలాన్ని గుర్తించాలి.
- హంగ్ సభలు ఏర్పాటైనప్పుడు గాని, అవిశ్వాస తీర్మానాలప్పుడు గాని లోక్‌సభకు తాజా ఎన్నికలు నిర్వహించాలి.
- లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే ఐదేళ్లలో మిగిలిన కాలానికి మాత్రమే ఆ సభ కొనసాగేలా చూడాలి.
- అసెంబ్లీ రద్దయినా, లోక్‌సభ పదవీ కాలంతో పాటు మిగిలిన కాలానికే అవి కొసాగాలి.
- రాష్ట్ర ఎన్నికల సంఘంతో కలిసి ఒకే ఫొటో గుర్తింపు కార్డును కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేయాలి.
- ఎన్నికల సామగ్రి, ఈవీఎంలు, వీవీ ప్యాట్లు, పోలింగ్ సిబ్బందిని సమకూర్చుకోవడంపై ఎన్నికల సంఘం ముందస్తు ఏర్పాటు చేయాలి.

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

**జమిలి పరిణామ క్రమం**

- జమిలి ఎన్నికలపై 41 ఏళ్ల కింద ప్రతిపాదన వచ్చింది. కేంద్ర ఎన్నికల సంఘం 1983లో విడుదల చేసిన తన ప్రారంభ వార్షిక నివేదికలో జమిలి ఎన్నికల ప్రస్తావన తెచ్చింది.
- 1999లో దేశ వ్యాప్తంగా ఐదేండ్లకోసారి లోక్ సభకు, శాసన సభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని ‘లా కమిషన్’ తన 170వ నివేదికలో సూచించిందని చెప్పారు.
- 2014లో బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోలో జమిలి ఎన్నికల అంశాన్ని చేర్చింది.
- 2015లో సిబ్బంది, ప్రజా ఫిర్యాదుల పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ తన 79వ నివేదికలో కూడా జమిలి ఎన్నికలను సమర్థించింది.
- 2016లో నీతి ఆయోగ్ జమిలి ఎన్నికల విధానంపై వర్క్‌షాప్ నిర్వహించింది.
- 2018, ఆగస్ట్ 30న జస్టిస్ బీఎస్ చౌహాన్ నేతృత్వంలోని లా కమిషన్ ముసాయిదా నివేదికను విడుదల చేసింది.
- 2019, ఆగస్ట్ 15న ఎర్రకోట నుంచి ప్రధాని మోదీ ప్రసంగిస్తూ వన్ నేషన్.. వన్ ఎలక్షన్ విధానాన్ని వెల్లడించారు.
- 2022లో ప్రధాన ఎన్నికల కమిషనర్ సుశీల్ చంద్ర కూడా జమిలిని స్వాగతించారు.
- 2023, సెప్టెంబర్ 2న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన 8 మందితో ఒక కమిటీని ఏర్పాటు చేశారు.
- కేంద్ర మంత్రి అమిత్ షా, లోక్‌సభలో విపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ చైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్ సుభాష్ కాశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీలను కమిటీలో సభ్యులుగా చేర్చింది. ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించింది.
- 2023, సెప్టెంబర్ 23న కమిటీ తొలి సమావేశం జరిగింది.
- కోవింద్ కమిటీ 2014, మార్చి 14న రాష్ట్రపతి ముర్ముకు 18,626 పేజీల నివేదికను అందచేసింది.

**అనంతారపు కృష్ణయ్య,**
**డైరెక్టర్,**
**శ్రీసాయి కోచింగ్ సెంటర్,**
**కోదాడ,**
**99487 50605**



## విద్య, ఉద్యోగ సమాచారం

### వరంగల్ నిట్‌లో...

**వరంగల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో డైరెక్ట్/డిప్యూటేషన్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 56
- **పోస్టులు:** ప్రిన్సిపల్ సైంటిఫిక్/టెక్నికల్ ఆఫీసర్, డిప్యూటీ రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, ఏఈ, జేఈ, ల్యాబ్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 7
- **వెబ్‌సైట్:** https://careers.nitw.ac.in

### ఓషన్ టెక్నాలజీలో...

**నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 152
- **పోస్టులు:** ప్రాజెక్ట్ సైంటిస్ట్, ప్రాజెక్ట్ టెక్నీషియన్, రీసెర్చ్ అసోసియేట్, ఎస్ఆర్ఎఫ్, జేఆర్ఎఫ్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 23
- **వెబ్‌సైట్:** https://www.niot.res.in

### ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో....

**దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రీజియన్లలో కింది పోస్టుల భర్తీకి ఆర్మీ ఆర్డినెన్స్ కార్ప్స్ సెంటర్ ప్రకటన విడుదల చేసింది.**

- **మొత్తం ఖాళీలు:** 723
- **పోస్టులు:** ట్రేడ్స్‌మ్యాన్ మేట్, ఫైర్‌మ్యాన్, జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్, టెలీ ఆపరేటర్, ఎంటీఎస్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 22
- **వెబ్‌సైట్:**https://www.aocrecruitment.gov.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : కరెంట్ అఫైర్స్, చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఇయర్ రౌండప్ నిపుణ (అనుబంధం) తరువాయి..

**సుప్రీంకోర్ట్ తీర్పులు**

**అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ**

- అలీఘర్ ముస్లిం యూనివర్సిటీని మైనారిటీ విశ్వవిద్యాలయంగా పరిగణించవచ్చని సుప్రీంకోర్ట్ తాజా తీర్పులో వెల్లడించింది.
- సుప్రీంకోర్ట్‌లో ఇంతకాలం వినియోగించిన న్యాయ ప్రతిమలోనూ మార్పులు వచ్చాయి. గతంలో కళ్లకు గంతలు కట్టుకొని ఒక చేతిలో త్రాసు, మరో చేతిలో కత్తి ఉండేది. దీనిలో తాజాగా మార్పులు చేశారు. ఒక చేతిలో త్రాసు మరో చేతిలో రాజ్యాంగం ఉంటుంది. అలాగే కళ్లకు గంతలను తొలగించారు.
- బిడ్డకు పాలివ్వడం తల్లి ప్రాథమిక హక్కు



అని, అలాగే ఆ బిడ్డకు తల్లిపాలు స్వీకరించడం కూడా ప్రాథమిక హక్కే అని కేరళ హైకోర్ట్ తీర్పు చెప్పింది.

- సామ్యవాదం, లౌకికత్వం భారత రాజ్యాంగంలో అంతర్భాగం అని సుప్రీం కోర్ట్ తీర్పు చెప్పింది. 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రవేశికలో చేర్చిన పదాలను తొలగించాలని దాఖలు చేసిన కేసుపై సుప్రీంకోర్ట్ తీర్పును వెలువరించింది.

**పారిశుద్ధ్య పనులు**

- పారిశుద్ధ్య పనుల్లో ఉన్న వారిలో 92% మంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సామాజిక వర్గం వాళ్లే ఉన్నారని ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో తేలింది. దేశ వ్యాప్తంగా 38,000 మంది ప్రాణాంతకమైన రీతిలో పారిశుద్ధ్య పనుల్లో ఉన్నారని వెల్లడించింది. ఇందులో 68.9% మంది ఎస్సీ, 14.7% మంది ఓబీసీ, 8.3% మంది ఎస్టీలు ఉన్నారని వెల్లడించింది.

**స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ అవార్డులు**

- కేటగిరీ-1 (10 లక్షలకు మించి జనాభా ఉన్న నగరాలు)లో తొలి మూడు ర్యాంకు లు సాధించిన నగరాలు- సూరత్, జబల్‌పూర్, ఆగ్రా
- కేటగిరీ-2 (జనాభా 3-10 లక్షల మధ్య ఉన్న నగరాలు) 1. ఫిరోజాబాద్, అమ్రావతి, ఝాన్సీ



- కేటగిరీ-3 (జనాభా 3 లక్షల కంటే తక్కువ) రాయ్‌బరేలీ, నల్లగొండ, నలఘర్

**ఆస్కార్ 2025**

- 2025 ఆస్కార్ బరిలో భారత్ తరపున లా పతా లేడీస్ (లాస్ట్ లేడీస్) సినిమా వెళ్లనుంది. ఉత్తమ విదేశీ చిత్రాల కేటగిరీలో ఇది పోటీ పడనుంది. దీనికి కిరాణ్ రావు దర్శకత్వం వహించారు.

**గలాతియా పోర్ట్**

- ప్రస్తుతం భారత్‌లో ఉన్న ప్రధాన పోర్టులకు అదనంగా మరో కొత్త పోర్ట్ వచ్చింది. అండమాన్ నికోబార్‌లోని గలాతియా బే ను ప్రధాన పోర్ట్‌గా ప్రకటించారు.

**అంతరిక్ష రంగ నిర్ణయాలు**

- అంతరిక్ష రంగానికి సంబంధించి కేంద్రం పలు కీలక నిర్ణయాలను ప్రకటించింది. భారతీయ అంతరిక్ష స్టేషన్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రయోగానికి రూ.20,193 కోట్లు, తర్వాతి తరపు వాహక నౌకల అభివృద్ధికి రూ.8240 కోట్లు, చంద్రయాన్-4 మిషన్‌కు రూ.2104 కోట్లు, వీనస్ మిషన్‌కు రూ.1236 కోట్లను మంజూరు చేసింది.

**మిషన్ మౌసమ్**

- రూ.2000 కోట్లను మిషన్ మౌసమ్‌కు కేంద్రం మంజూరు చేసింది. రానున్న రెండు సంవత్సరాల్లో దీన్ని అమలు చేయనుంది. వాతావరణం సంబంధిత పరిశోధనలకు దీన్ని వినియోగించనున్నారు.

**ఆయుష్మాన్ భారత్**

- 70 సంవత్సరాలు దాటిన అందరికీ ఆయుష్మాన్ భారత్ మంజూరు చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.

**పీఎం ఈ-డ్రైవ్**

- పీఎం ఎలక్ట్రిక్ డ్రైవ్ రెవల్యూషన్ ఇన్ ఇన్నోవేటివ్ వెహికల్ ఎన్‌హాన్స్‌మెంట్ పథకాన్ని రూ.10,900 కోట్లతో కేంద్ర క్యాబినెట్ మంజూరు చేసింది.

**శ్రీవిజయపురం**

- పోర్ట్ బ్లెయర్ పేరును శ్రీవిజయపురం అని మారుస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.

**70వ సినీ అవార్డులు**

- రిషభ్ శెట్టి ఉత్తమ నటుడిగా 70వ జాతీయ అవార్డ్‌ను పొందాడు. అలాగే కాంతార సినిమా ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా అవార్డ్ గెలుచుకుంది. ఉత్తమ నటీమణులుగా నిత్యామీనన్, మానసిపరేఖ్ ఎంపికయ్యారు.




**రామసేతు**

- రామసేతుకు సంబంధించిన పూర్తి స్థాయి మ్యాపింగ్‌ను ఇస్రో, నాసా సంయుక్తంగా రూపొందించాయి. ఆరు సంవత్సరాలుగా చేసిన యత్నం ఫలించింది. సముద్రం లోపల రామసేతు నిర్మాణం ఉన్నట్లు గుర్తించారు.

**లిథియం నిల్వల గుర్తింపు**

- కర్ణాటకలోని మాండ్య, యాదగిరి జిల్లాలో లిథియం నిల్వలను గుర్తించారు. 1600 టన్నులు ఉండవచ్చని అధికారులు పేర్కొన్నారు.

**క్రిష్, భూమి**

- డీడీ కిసాన్ చానల్‌లో క్రిష్, భూమి అనే కృత్రిమ మేధ యాంకర్లను ప్రవేశపెట్టారు. ఒక ప్రభుత్వ చానల్‌లో ఏఐతో పనిచేసే రోబోలను ప్రవేశపెట్టడం ఇదే ప్రథమం. మే 26 నుంచి జరిగే కార్యక్రమాల్లో ఈ యాంకర్లు పాల్గొంటున్నాయి.

**అంటార్కిటిక్ ట్రీటీ**

- 46వ అంటార్కిటిక్ ట్రీటీ కన్సల్టేటివ్ సమావేశం మే 20 నుంచి 30 మధ్య కొచ్చిలో నిర్వహించారు. నేషనల్ సెంటర్ ఫర్ పోలార్ అండ్ ఓషన్ రీసెర్చ్ ఏర్పాటు చేశారు. గతంలో ఈ తరహా సమావేశం భారత్‌లో 2007లో నిర్వహించారు. మైత్రి-2 స్టేషన్ ఏర్పాటుకు భారత్ విన్నవించింది.

**రామ్‌లల్లా**

- అయోధ్యలో రామమందిర నిర్మాణానికి జనవరి 22న ప్రధాని మోదీ భూమి పూజ చేశారు. నగర శైలిలో ఈ దేవాలయాన్ని నిర్మించనున్నారు.

**అక్షరాస్యత, సంపూర్ణక్షరాస్యత**

- అక్షరాస్యత, సంపూర్ణక్షరాస్యత పదాలను విద్యా మంత్రిత్వ శాఖ పునర్‌నిర్వచించింది. అక్షరాస్యత అంటే చదవడం, రాయడం, జీవన నైపుణ్యాలు, చిన్న గణాంకాలు చేయగలగాలి. సంపూర్ణాక్షరాస్యత అంటే ఒక ప్రాంతంలో 95% మంది అక్షరాస్యులైతే దాన్ని సంపూర్ణాక్షరాస్యతగా ప్రకటిస్తారు.

**దీపోత్సవం గిన్నిస్ రికార్డ్**

- అయోధ్య దీపోత్సవంలో రెండు గిన్నిస్ రికార్డులు నమోదయ్యాయి. 1100 మంది భక్తులు, 28 లక్షల దీపాలను వెలిగించారు. ఇంత ఎక్కువ సంఖ్యలో ఇందులో పాల్గొనడం ఇదే ప్రథమం.

**అమృత్ పరంపర**

- సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని రెండు సంవత్సరాల పాటు నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. దేశానికి సర్దార్ పటేల్ చేసిన సేవను తెలిపేందుకు ఉద్దేశించిన రోజు ఇది. ఇందులో భాగంగా మొదట అమృత్ పరంపర అనే సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రకటించారు. భారత ప్రాచీన కళలను నిలుపుకొనేందుకు ఉద్దేశించిన వేడుక ఇది.

**క్షయ నివారణలో పురోగతి**

- క్షయ వ్యాధిని నిరోధించడంలో భారత్ ప్రగతిని చూపింది. 2015 నుంచి 2023 మధ్య 17.7% కేసుల సంఖ్య తగ్గినట్లు గుర్తించింది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో 3.3 ప్రకారం 2030 నాటికి క్షయని పూర్తి స్థాయిలో కట్టడి చేయాలి. అయితే 2025 నాటికే దీన్ని సాధించాలన్నది భారత్ లక్ష్యం.

**ప్రవాసీ భారతీయ దివస్**

- 18వ ప్రవాసీ భారతీయ దివస్ సమావేశాన్ని 2025లో జనవరి 8 నుంచి 10 వరకు నిర్వహించనున్నారు. భువనేశ్వర్‌లో ఇది జరగనుంది. దీనికి సంబంధించిన వెబ్‌సైట్‌ను కేంద్రం ప్రారంభించింది.

**మహిళా బెటాలియన్**

- పూర్తిగా మహిళలు మాత్రమే ఉండే ఒక కొత్త మహిళా బెటాలియన్ ఏర్పాటుకు సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌కు కేంద్ర హోం శాఖ అనుమతిచ్చింది. లింగ సమానత్వాన్ని పెంపొందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. సీఐఎస్ఎఫ్‌కు ఇటీవల పార్లమెంట్ భద్రత బాధ్యతను కూడా అప్పగించారు. ఈ వ్యవస్థను 1969లో ఏర్పాటు చేశారు.



**ప్రసూతి ప్రయోజన చట్టం**

- కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా ప్రసూతి ప్రయోజన చట్టం వర్తిస్తుందని మద్రాస్ హైకోర్ట్ తాజాగా తీర్పు చెప్పింది. ఈ చట్టం 1961లో చేశారు. దీన్ని 2017లో సవరించారు. సవరణ చట్టం ప్రకారం 12 వారాల పాటు ప్రసూతి సెలవులను ఇస్తారు.

**ఈ-మైగ్రేట్ పోర్టల్**

- ఈ-మైగ్రేట్ వి2.0 పోర్టల్‌తో పాటు మొబైల్ అప్లికేషన్‌ను కూడా విదేశాంగ శాఖ ప్రారంభించింది. విదేశాల్లో పనిచేయాలనుకుంటున్న భారత పౌరులకు సాయం చేసేందుకు ఇది ఉద్దేశించింది. పాస్‌పోర్ట్‌తో సహా ఇతర ముఖ్య డాక్యుమెంట్లను డిజిటల్ రూపంలోకి మార్చుకొనేందుకు వీలుంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కామన్ సర్వీస్ సెంటర్లలో కూడా ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. స్థానిక భాషలో సేవలు అందుబాటులో ఉంటాయి. గల్ఫ్ దేశాలకు వెళ్లిన వాళ్లకు 24/7 పద్ధతిలో సేవలు అందిస్తారు.

**ఆధార్ వినియోగిత**

- యూపీఎస్సీ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించే పరీక్షల్లో అభ్యర్థులను గుర్తించేందుకు ఆధార్‌ను వినియోగించుకోవచ్చని కేంద్రం అనుమతి ఇచ్చింది. అలాగే ఆధార్‌కు సంబంధించి సుప్రీంకోర్ట్ కీలకమైన తీర్పును వెలువరించింది. ఈ కార్డును కేవలం గుర్తింపు కోసం మాత్రమే వినియోగించాలని, జన్మ తేదీకి ఇది సాక్ష్యం కాదని చెప్పింది.




**హైదరాబాద్ మెట్రో**

- హైదరాబాద్ మెట్రో రైల్ నెట్‌వర్క్‌లోని మొత్తం 57 స్టేషన్లు గ్రీన్ సర్టిఫికేషన్ పొందాయి. అన్ని స్టేషన్లు కూడా నిర్మాణం, కార్యకలాపాలకు సంబంధించి ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ఇచ్చే గ్రీన్ ఎగ్జిస్టింగ్ ఎంఆర్‌టీఎస్ ప్లాటినం సర్టిఫికేషన్‌ను పొందాయి. అలాగే పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన 18వ గ్లోబల్ కమ్యూనికేషన్స్ కాంక్లేవ్‌లో ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రైలు మూడు అవార్డులను గెలుచుకుంది. ట్రావెల్ సెక్టార్‌లో ఉత్తమ కంటెంట్ మార్కెటింగ్ క్యాంపెయిన్, బెస్ట్ ఇంటర్నల్ కమ్యూనికేషన్స్ క్యాంపెయిన్, ఉత్తమ సోషల్ మీడియా క్యాంపెయిన్ అవార్డులను పొందింది. అలాగే అత్యుత్తమ భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నందుకు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్‌కు గోల్డెన్ పీకాక్ అవార్డ్ కూడా దక్కింది.

**కేస్ స్టడీగా మెట్రో**

- హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్ విజయగాథను స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం మేనేజ్‌మెంట్ విద్యార్థులకు, ప్రాక్టీషనర్లకు కేస్ స్టడీగా ప్రచురించనున్నారు. అమలులో ఎదురయ్యే అనేక సమస్యలను అధిగమించి మెట్రో అందుబాటులోకి తెచ్చినందుకు ఆ యూనివర్సిటీ విద్యార్థులు అధ్యయనం చేయనున్నారు.

**హైకోర్ట్ నిర్మాణం**

- హైకోర్ట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 100 ఎకరాలు కేటాయించింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం ప్రేమావతి పేట, బుద్వేల్ గ్రామ పరిధిలో నిర్మిస్తున్నారు.

**సిటీ కళాశాల**

- హైదరాబాద్‌లోని సిటీ కళాశాల న్యాక్ గుర్తింపులో అత్యున్నత గ్రేడ్‌ను సాధించింది. ఈ కళాశాల మొత్తం నాలుగు పాయింట్లకు 3.67 పొందింది.



**పుట్టస్వామి**

- కర్ణాటక హైకోర్ట్ మాజీ జడ్జి పుట్టస్వామి కన్ను మూశారు. గోప్యత ప్రాథమిక హక్కు అంటూ సుప్రీంకోర్ట్ తీర్పు ఇచ్చిన కేసును ఆయనే దాఖలు చేశారు.

**యామిని కృష్ణమూర్తి**

- ప్రముఖ సంప్రదాయ నృత్య కారిణి యామిని కృష్ణమూర్తి ఆగస్ట్ 3న మరణించారు.

**బుద్ధదేవ్ భట్టాచార్య**

- వామపక్ష నాయకుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, బుద్ధదేవ్ భట్టాచార్య ఆగస్ట్ 8న కన్ను మూశారు.

**నట్వర్ సింగ్**


- భారత విదేశాంగ మంత్రిగా, విదేశాంగ శాఖలో ఉన్నత పదవులు నిర్వహించిన నట్వర్ సింగ్ మరణించారు.

**అన్షుమన్ గైక్వాడ్**

- ప్రముఖ క్రికెటర్ అన్షుమన్ గైక్వాడ్ జూలై 31న మరణించారు.

**నారీమన్**

- ప్రముఖ న్యాయ కోవిదుడు నారీమన్ మరణించారు.



**తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత ధరల వద్ద తలసరి ఆదాయం (పీసీఐ) (2022-23)**

**ఎక్కువగా ఉన్న జిల్లాలు**

1) రంగారెడ్డి- 9,46,862
2) హైదరాబాద్- 4,94,033
3) సంగారెడ్డి- 3,22,394

**తక్కువగా ఉన్న జిల్లాలు**

33) జనగామ- 2,17,277
32) నాగర్‌కర్నూలు- 2,10,915
31) వనపర్తి- 2,09,390